క్లుప్తంగా

జెడ్పీ కార్యాలయంలో సంబురాలు



కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ కనకయ్య

చుంచుపల్లి: జిల్లా ప్రజా పరిషత్ పాలకమండలి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం జెడ్పీ సమావేశ మందిరంలో సంబురాలు జరుపుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా కోరం కనకయ్య ఐదో వసంతంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో ఉద్యోగులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంచర్ల చంద్రశేఖర్‌రావు, విద్యాలత, నాగలక్ష్మి, మల్లవరపు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు లేక అంగన్‌వాడీకి తాళం

పాల్వంచరూరల్: పిల్లలు ఉన్నా, లేకున్నా అంగన్‌వాడీ కేంద్రం తెరిచే ఉంచాల్సి ఉన్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపంతో అలా జరగడంలేదు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఈ విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి పిల్లలు లేరు. అయితే, అంగన్‌వాడీ టీచర్, ఆయా మాత్రం విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో కేంద్రాన్ని ఎత్తివేసి ఇంకో చోట విలీనం చేయాలని సర్పంచ్ విజయ్‌కుమార్ ఇటీవల మండల సభలో కోరారు. అయినా పట్టించుకోకపోగా సోమవారం తాళం వేసి కనిపించింది. ఈ విషయమై సీడీపీఓ కనకదుర్గను వివరణ కోరగా, పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తుండడంతో అంగన్‌వాడీ కేంద్రానికి ఎవరూ రావడం లేదన్నారు. అయినా టీచర్ లేదా ఆయా కేంద్రాన్ని తెరవాలని చెప్పారు. సోమవారం టీచర్ సెలవులో ఉండగా, ఆయా ఎందుకు రాలేదో విచారిస్తామని తెలిపారు.

10న విద్యుత్ వినియోగదారుల సదస్సు

పాల్వంచ: ఈ నెల 10వ తేదీన పాల్వంచ డివిజన్ పరిధిలోని ములకలపల్లి సబ్‌స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహించనున్నామని ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్వీ వేణుగోపాలచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లు మార్చడం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబూషన్ సిస్టం పెంపుదల, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు తదితర అంశాలపై పాల్వంచ, ములకలపల్లి వినియోగదారుల నుంచి రాత పూర్వకంగా ఫిర్యాదులు స్వీకరిస్తామని, ఫిర్యాదులు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు స్వీకరిస్తామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

కొత్తగూడెంఅర్బన్: ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇళ్ల ప్లాట్లను ప్రభుత్వ ధరతోనే కేటాయించాలని కోరుతూ పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, రవి, గుణిరామ్, ఉమామహేశ్వరరావు, సాల్మన్‌రాజు, రామ్‌రెడ్డి, శ్రీధర్, మాధవీలత, వనిత, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుల వైఫల్యాలే కాంగ్రెస్ గెలుపునకు నాంది

ఇల్లెందు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలే కాంగ్రెస్ గెలుపునకు బాటలు వేస్తాయని కాంగ్రెస్ నాయకురాలు, సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి తెలిపారు. తాము అధికారంలోకి రాగానే మేనిఫెస్టో తూచా తప్పక అమలుచేయడమే కాక సుభిక్ష పాలన అందిస్తామని చెప్పారు. మండలంలోని లచ్చగూడెం, వేపలగడ్డ, కొమ్ముగూడెంలో సోమవారం గడప గడపకు కాంగ్రెస్ పేరిట రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. నాయకులు కుర్సం రామలింగేశ్వరరావు, కుర్ర రమేశ్, నవీన్, రాజు, రాంబాబు, పూర్ణయ్య, చింటూ పాల్గొన్నారు.

మనోధైర్యంతో ముందడుగు వేయాల్సిందే

కొత్తగూడెంఅర్బన్/కొత్తగూడెంటౌన్: ఎంతటి సమస్య ఎదురైన కూడా విద్యార్థులు మనోధైర్యంతో ముందడుగు వేయాల్సిందేనని, తద్వారా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెరువులో పడి డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఆత్మహత్యకు గల అసలు కారణాలను పోలీసులు వెలికితీసి, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోటా శివశంకర్ కోరారు.

బుగ్గవాగు ప్రక్షాళనకు సిద్ధం

- రూ.9 కోట్ల నిధులతో పనులు చేపట్టేలా డీపీఆర్
- ఇరువైపులా రిటైన్ వాల్.. వాకింగ్ ట్రాక్ కూడా..
- త్వరలోనే మొదలుకానున్న టెండర్ల ప్రక్రియ
- లోలెవెల్ కాజ్‌వేల స్థానంలో హైలెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని వినతులు



ఇల్లెందు పట్టణంలో ప్రవహిస్తున్న బుగ్గవాగు

ఇల్లెందు: ఇల్లెందు పట్టణం మధ్య నుంచి ప్రవహిస్తున్న బుగ్గవాగును ప్రక్షాళన చేయాలని మున్సిపల్ పాలకవర్గం కంకణం కట్టుకుంది. ఈ మేరకు డీపీఆర్ సిద్ధం కాగా.. టీయూఎఫ్ఐడీసీ, డీఎంఎఫ్ నిధులు రూ.9 కోట్లు సైతం సిద్ధంగా ఉన్నాయి. దీంతో వాగు వెంట ఇరువైపులా సుమారు నాలుగు కి.మీ. రిటైన్ వాల్ నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే, ఇరువైపులా వాకింగ్ ట్రాక్ నిర్మించి వాగులో చెత్తాచెదారం వేయకుండా ఫెన్సింగ్ ఏర్పాటుచేస్తారు. తద్వారా పట్టణవాసులకు ముంపు భయం తొలగిపోవడమే కాక పార్క్ తరహా ట్రాక్ అందుబాటులోకి రానుంది.

వరద ముప్పు లేకుండా..

పట్టణం మధ్య నుంచి ప్రవహించే బుగ్గవాగును ఇరువైపులా ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. అలాగే, ఇళ్లు, షాపుల్లో వెలువడే చెత్తను వాగులో వేస్తుండడంతో నిండా సిల్ట్ పేరుకుపోయి వర్షాల సమయాన వాగు పొంగి లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయి. ఇక బుగ్గవాగుపై రెండు చోట్ల లోలెవెల్ కాజ్‌వేలు ఉండగా.. వాగు పొంగినప్పుడు వరద కాజ్‌వేల పైనుంచి ప్రవహిస్తోంది. ఇలా బుగ్గవాగు, అలుగువాగుల వల్ల సత్యనారాయణపురం, ఇల్లెందులపాడు వాసులకు ఏటా వరద పోటు తప్పటం లేదు. ఈ నేపథ్యాన రిటైనింగ్ వాల్ నిర్మించి వరద ముంపు నుంచి ప్రజలను కాపాడాలని నిర్ణయించారు. అలాగే, ఫెన్సింగ్ ఏర్పాటుతో చెత్తాచెదారం వేసే అవకాశముండదని.. తద్వారా పూడిక బాధ ఎదురుకాదని చెబుతున్నారు. ఇప్పటికే ఉన్నతాధికారులు పరిశీలించిన నేపథ్యాన డీపీఆర్ సిద్ధమవుతుండగా, ఆ తర్వాత టెండర్ ప్రక్రియపై దృష్టి సారించనున్నారు.

చేపట్టనున్న పనులు..

ఎన్నో ఏళ్లుగా బుగ్గవాగును ప్రక్షాళన చేయాలని కోరుతుండగా ఇప్పుడు రూ.9 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు అధికారులు కూడా పరిశీలించడంతో పనులకు మోక్షం వచ్చినట్లేనని భావిస్తున్నారు. పట్టణం మధ్య నుంచి అంటే హిందూ శ్మశాన వాటిక నుంచి స్టేషన్ బస్తీ ముగింపు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర వాగు ప్రవహిస్తోంది. నెంబర్–2 బస్తీ, ఎల్‌బీఎస్ నగర్, స్టేషన్ బస్తీలకు ముప్పు ఉన్న నేపథ్యాన రెండు వైపులా రివిట్‌మెంట్, వాగు వెంట ఇరువైపులా వాకింగ్ ట్రాక్ నిర్మించి వాగులో చెత్తాచెదారం వేయకుండా ఫెన్సింగ్ ఏర్పాటుచేస్తారు. కాగా, పట్టణంలో అంతర్భాగమైన సత్యనారాయణపురం వాసులకు వాగు ఉధృతంగా ప్రవహించినప్పుడు ముంపు ఎదురవుతోంది. సత్యనారాయణపురానికి మరోమార్గంలో వెళ్లే అవకాశమున్న బర్లపెంట మీదుగా రహదారిపై బుగ్గవాగు ఆటంకంగా ఉంది. బర్లపెంట వద్ద లోలెవెల్ కాజ్‌వే ఉంది. దీనికి తోడు నెంబర్–2 బస్తీ నుంచి ఎన్‌జీఓ కాలనీ మీదుగా బస్టాండ్‌కు వెళ్లే మార్గంలోనూ బుగ్గవాగు మీద లోలెవెల్ కాజ్‌వేనే ఉంది. ఈ రెండుచోట్లే కాక ఇంకా ఇబ్బంది ఉన్న చోట్ల హైలెవెల్ వంతెనలు నిర్మిస్తే బుగ్గవాగు ప్రక్షాళన పనులకు సార్థకత ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

హైలెవెల్ వంతెనలు అవసరం..



పట్టణం మధ్య నుంచి ప్రవహించే బుగ్గవాగుపై హైలెవెల్ వంతెనలు నిర్మించాలి. లోలెవెల్ కాజ్‌వేలతో ఏటా వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ కాజ్‌వేల్లో చెత్తాచెదారం అడ్డుగా పడి నీరంతా ఇళ్లల్లోకి చేరుతోంది. దీంతో వర్షాకాలం వస్తోందంటే ఆందోళన మొదలవుతోంది.

–సాంబ, నంబర్–2 బస్తీ, ఇల్లెందు

డీపీఆర్ సిద్ధం అవుతోంది..



బుగ్గవాగు ప్రక్షాళన కోసం డీపీఆర్ రెడీ అవుతోంది. పనులు చేపట్టేందుకు రూ.9 కోట్ల నిధులు ఉన్నాయి. వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించడమే కాక ట్రాక్ ఏర్పాటుచేస్తాం. అలాగే, పార్క్ మాదిరి మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దనున్నాం. దీంతో పూడికకు అవకాశం ఉండదు.

–డి.వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్, ఇల్లెందు

గద్దర్‌కు ఘన నివాళి

ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు పలువురు ఘన నివాళులర్పించారు. పోరాటమే ఊపిరిగా బతికారని, జీవితాంతం పీడిత, తాడిత ప్రజల గొంతుకగా మారారని కొనియాడారు. సాంస్కృతిక విభాగానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



సింగరేణి (కొత్తగూడెం): నివాళులర్పిస్తున్న దృశ్యం



కొత్తగూడెంఅర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు



ఇల్లెందురూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు

6వ వార్డులో..

సింగరేణి(కొత్తగూడెం): 6వ వార్డ్‌లోని అంబేడ్కర్‌భవన్, మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొయ్యాడ వెంకన్న, భూపేశ్, బొంకురు పోషం, సామర్ల సమ్మయ్య, ఆవులూరి సంజీవరావు, ఇండిగపల్లి శంకర్, కొత్తురి మదనయ్య, సావటి స్వామి, ఇల్లందుల దుర్గయ్య, జనగాం రాజయ్య, మద్దికుంట గణేశ్, రంగారావు పాల్గొన్నారు.

బస్టాండ్ సెంటర్‌లో..

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వి.శాంతిరామ్, చింతలచెర్వు గెర్షోము, వెంగళ కనకయ్య, సారయ్య, మంగపతిరావు, నాగయ్య, గౌస్, హరిగోపాల్, దూడల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందులో..

ఇల్లెందురూరల్: ఇల్లెందులో నిర్వహించిన సంతాప సభలో పలు పార్టీలు, సంఘాల నాయకులు ఆవునూరి మధు, సారంగపాణి, రాంసింగ్, జటంగి వెంకన్న, తొగర సామేలు, తోడేటి నాగేశ్వరరావు, మోహన్‌రావు, నర్సింహారావు, గోపి, కిరణ్ పాల్గొన్నారు.

రోడ్డెక్కిన గ్రామపంచాయతీ కార్మికులు



ఇల్లెందురూరల్: రాస్తారోకో చేస్తున్న దృశ్యం



చుంచుపల్లి: రాస్తారోకో చేస్తున్న కార్మికులు

ఇల్లెందురూరల్: న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం రోడ్డెక్కారు. ఇల్లెందులోని ప్రధాన రహదారిపై రాస్తారాకో చేశారు. ఈ మేరకు వాహనాలు నిలిచిపోగా పోలీసులు చేరుకొని కార్మికులను పక్కకు తప్పించే ప్రయత్నం చేసినా ససేమిరా అనడంతో నాయకులను అదుపులోకి తీసుకుని రాస్తారోకో విరమింపజేశారు. ఆవునూరి మధు, ముద్రగడ్డ వంశీ, సారంగపాణి, యాకూబ్‌షావలి, రాంసింగ్, పులి సైదులు, డానియల్, నబీ, జటంగి వెంకన్న, సామేలు, మోహన్‌రావు, నర్సింహారావు, గోపి, రాధాకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా 33వ రోజు సోమవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచుపల్లి మండల సీపీఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ.. 33 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో వీరన్న, దుంపల అమర్‌నాథ్, కిశోర్‌కుమార్, వంశీ, ప్రవీణ్, వెంకన్న, ఐలయ్య, మంజుల, సరోజ, నరేశ్, అనిల్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు: గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రం జూలూరుపాడులో చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద జీపీ కార్మికులు ధర్నా నిర్వహించారు. జీపీ కార్మికులకు సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా, ఎస్ఎఫ్ఐ మద్దతు తెలిపాయి. వల్లమల్ల చందర్‌రావు, గార్లపాటి వెంకటి, చాంద్‌పాషా, బానోత్ ధర్మా, గోపాల్‌రావు, రాయల సిద్దు, గార్లపాటి పవన్‌కుమార్, బోడా అభిమిత్ర, భూక్యా వీర్యా, ఉబ్బనిపల్లి నరేశ్, ధనవంతరావ్, హరిసింగ్, నాగు, నాగేశ్, సురేశ్, తంబర్ల లక్ష్మి, రజనీ, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

సింగరేణి(కొత్తగూడెం): స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లపై కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలోని ఎస్ఓటూ జీఎం చాంబర్‌లో పలు విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్ఓటు జీఎం కోటిరెడ్డి, ఎస్ఈ (ఈఅండ్ఎం) శ్రీకాంత్, డీవైఎస్ఈ అచ్యుతరామయ్య, పర్సనల్ డిపార్ట్‌మెంట్ పీఓలు మురళీ, సుధాకర్, ఎం.శ్రావణ్‌కుమార్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారి లేకుండానే సీసీ రోడ్డు నిర్మాణం



పగుళ్లు వచ్చిన రోడ్డు ఇదే..

టేకులపల్లి: సంబంధిత శాఖ అధికారి లేకుండానే టేకులపల్లి మండలంలో అడ్డగోలుగా సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో బురద కష్టాల నుంచి ప్రజలను విముక్తి చేసి, మెరిసే రోడ్లతో గ్రామీణ ప్రాంతాలు కళకళలాడాలనే ఉద్దేశంతో ఇటు సింగరేణి, అటు ప్రభుత్వం రూ.కోట్లు నిధులు కేటాయిస్తున్నాయి. మండలంలోని రాంపురం పంచాయతీకి ఎమ్మెల్యే నిధులు నుంచి సుమారు రూ.70 లక్షలు మంజూరు చేశారు. ఆదివారం సంబంధిత శాఖ అధికారికి చెప్పకుండానే అడ్డగోలుగా, నాణ్యత లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం విశేషం. ఈ రోడ్డు ఒక్క రోజుకే పగుళ్లు ఏర్పడ్డాయి. ఏఈ నవీన్‌ను వివరణ కోరగా రాంపురంలో సీసీ రోడ్డు నిర్మాణం సోమవారం చేపట్టాల్సి ఉందని, కానీ, సదరు కాంట్రాక్టర్ చెప్పకుండానే ఆదివారం రోడ్డు నిర్మాణం ప్రారంభించాడన్నారు. నిర్మించిన రోడ్డును పరిశీలిస్తానని, నాణ్యతా ప్రమాణాలు లేకుంటే తగిన చర్యలు తీసుకుంటానన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జూలూరుపాడు: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ సోమవారం జూలూరుపాడులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ మాట్లాడుతూ.. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, నూతన విద్యావిధానం అమలు పరచకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బోడా అభిమిత్ర, చిమట సర్వేశ్‌కుమార్, కల్యాణ్, సాయి, నవీన్, అనిల్, తేజ, ప్రవీణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

తొలగించినవారిని విధుల్లోకి తీసుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న విజయలక్ష్మి తదితరులు

కొత్తగూడెంఅర్బన్: న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పది రోజులు సమ్మె చేస్తే హెచ్ఎంలు కార్మికులను విధుల నుంచి తొలగించారని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి కోరారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం మిడ్డే మీల్స్ జిల్లా సూపరింటెండెంట్‌కు, డీఈఓ, ఎంఈఓలకు వినతిపత్రాలు అందించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ.. చుంచుపల్లి మండలంలోని పెనుబల్లి యూపీఎస్‌లో 22 ఏళ్లుగా పాండ్ల రోశమ్మ, చాకిరి సాంబ మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పూనుకున్నామని, దీంతో పెనుబల్లి యూపీఎస్ కార్మికులు సమ్మెలో పాల్గొనగా వారిని హెచ్ఎం విధుల నుంచి తొలగించి కొత్తవారిని నియమించారని తెలిపారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకొని, హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తాగునీటి సమస్య తీర్చాలని వినతి



ధర్నా చేస్తున్న ప్రజాపంథా నాయకులు

పాల్వంచరూరల్: తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీఓ బి.అప్పారావుకు సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మండలంలోని బంజర గ్రామ పంచాయతీలోని చిరుతానిపాడు, బంద్రుగొండ గ్రామ పంచాయతీలోని సోలార్ పంప్‌సెట్ మరమ్మతులకు గురికావడంతో తాగునీటికి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నిమ్మల రాంబాబు, పూనెం రమేశ్, మడకం భద్రయ్య, బద్దం సతీశ్, మడవి జోగారావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట ధర్నా

పోడుసాగుదారులందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నిమ్మల రాంబాబు మాట్లాడుతూ.. సర్వే చేయని ప్రాంతాల్లో సర్వే చేసి వలస ఆదివాసీలకు, గిరిజనేతరులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కుంజ రమేశ్, కంటె గోవర్ధన్, నిట్టా అమృతరావు, తాటి రాధ, సరియం పద్మ, నెల్లెల హేమలత, మల్లమ్మ, వి.జనార్దన్, కె.ప్రభాకర్, టి.వెంకటరమణ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మిషన్ ఇంద్రధనుష్–2

సుజాతనగర్: ఈ నెల 12 వరకు నిర్వహించనున్న మిషన్ ఇంద్రధనుష్–2 వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా సీతంపేటబంజర, సింగభూపాలెం గ్రామాల్లో సోమవారం వ్యాక్సిన్లు వేశారు. ఐదేళ్ల లోపు వయసు గల చిన్నారులతో పాటు, పలువురు గర్భిణులకు వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి బి.రమేశ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కింద అప్పుడే పుట్టిన శిశువు మొదలు గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ వ్యాక్సిన్ ఇవ్వాలని సూచించారు.

ప్రభుత్వాస్పత్రికి చేరిన 108

ప్రభుత్వం కొత్తగా అందించిన 108 వాహనం స్థానిక ప్రభుత్వాస్పత్రికి సోమవారం చేరింది. ప్రతి మండలానికో 108 వాహనం సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ వాహనాన్ని పంపిణీ చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. అయితే, 108 వాహనాన్ని నిలిపి ఉంచేందుకు షెడ్ ఏర్పాటు చేయలేదు. దీంతో ఖాళీ సమయాల్లో వాహనం ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా షెడ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన



చిన్నారికి అన్నప్రాశన చేస్తున్న డీవీ

ఇల్లెందు: ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేలా ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు వార్డుల్లో పర్యటిస్తున్నారు. సోమవారం 5వ వార్డు పరిధి నంబర్–2 బస్తీలో 'ఇంటింటికీ మున్సిపల్ పాలకవర్గం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచమ్మగుడిలో పూజలు చేశాక వార్డు కౌన్సిలర్ యలమందల వీణవాసుతో కలిసి ఇంటింటికీ వెళ్లి సమస్యలు వాకబు చేశారు. దీర్ఘకాల సమస్యలను ప్రణాళికాయుతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ కుమారస్వామి, కౌన్సిలర్లు సయ్యద్ ఆజమ్, వారా రవి, కటకం పద్మావతి, కుమ్మరి రవీందర్, అంకెపాక నవీన్, వాంకుడోతు తార, ఏఈ శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్ఐ రాధాకృష్ణ, ఏఈ శంకర్ పాల్గొన్నారు.

తల్లి పాలు శ్రేష్ఠమైనవి

పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని మున్సిపల్ చైర్మన్ డీవీ తెలిపారు. సోమవారం 24వ వార్డులో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక కౌన్సిలర్ వాంకుడోతు తారతో కలిసి చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్షరభ్యాసం చేశారు.

పోటీ పర్యటనలకు సిద్ధం?

ప్రజల చెంతకు మున్సిపల్ పాలకవర్గం పేరిట చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, ఆయనకు పోటీగా మరో కార్యక్రమం నిర్వహించాలని పలువురు కౌన్సిలర్లు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. పాలక వర్గంలో చైర్మన్‌కు వ్యతిరేకంగా ఓ వర్గం కొనసాగుతుండగా, గతంలో అవిశ్వాసం వరకు వెళ్లారు. ఇప్పుడు చైర్మన్ చేపట్టిన కార్యక్రమంలో తొలిరోజు ఏడుగురు కౌన్సిలర్లు పాల్గొనగా, మిగతా వారు పోటీగా మరో కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ప్రజా సమస్యలపై ఉద్యమించాలి



మాట్లాడుతున్న చందర్‌రావు

జూలూరుపాడు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులపై ఉద్యమించాలని సీపీఎం మండల నాయకుడు వల్లమల్ల చందర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం జూలూరుపాడు సీపీఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని, రాష్ట్రంలో పోడు భూముల పట్టాల పంపిణీ పూర్తిస్థాయిలో జరగలేదని, అర్హులైన గిరిజనేతరులకు తక్షణమే ఇవ్వాలన్నారు. సమావేశంలో గార్లపాటి వెంకటి, ఊడల వెంకటేశ్వర్లు, లకావత్ శ్రీను, జల్లిక రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జేకే క్రీడా మైదానం పరిశీలించిన జీఎం

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే కాలనీ సింగరేణి స్కూల్ క్రీడా మైదానాన్ని ఏరియా జీఎం జాన్ ఆనంద్ సందర్శించి పరిశీలించారు. సోమవారం గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్‌తో కలిసి సందర్శించి అక్కడి వాకింగ్ ట్రాక్‌ను ఓపెన్ జిమ్‌ను పరిశీలించారు. అనంతరం వాకర్స్‌తో ముచ్చటించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఎస్ఈ సివిల్ రవికుమార్, ఎస్టేట్ అధికారి మహేశ్, సివిల్ ఈఈ వెంకటేశం, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న కూనంనేని సాంబశివరావు

పాల్వంచ: ఉన్నత చదువులు పేద విద్యార్థులకు దూరం కాకూడదన్న లక్ష్యంతో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు ఏటా పలువురు విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తుండటం అభినందనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం స్థానిక నవభారత్‌కు చెందిన వడ్డె కార్తీక్ బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. కాగా పేద విద్యార్థి కావడంతో అతడికి రూ.20 వేల నగదును కూనంనేని చేతుల మీదుగా సాయిబాబు అందించారు. కార్యక్రమంలో ఎస్‌కె.సాబీర్ పాషా, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, శనగారపు శ్రీనివాసరావు, జకీరయ్య, శేఖర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.